విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
మంగళవారం 31 - 12 - 2024

# రంగు మార్చేందుకు రంగం సిద్ధం...!




కూడేరు, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

ఆయన ఒక కాంట్రాక్టర్ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతలను ప్రసన్నం చేసుకోవడం తో కాంట్రాక్టు ఎదిగారు. ఐదేళ్ల క్రితం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంచలన విజయం నమోదు చేసి ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. ఆ సమయంలో వైసిపి గాలి బాగా వేస్తున్నాడంతో రాజకీయ నాయకుడిగా అవతారమేత్తాలనుకున్నాడు. ఆ కాంట్రాక్టర్ తనకు సంబంధించిన ఒక కార్డును ఉపయోగించాడు. సమీప బంధువులైన ఓ పోలీస్ అధికారిని అడ్డం పెట్టుకున్నారు. తన నరనరాల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానం ప్రవహిస్తుందని తెలుగుదేశం పార్టీ వ్యతిరేకినని ప్రచారం చేసుకున్నాడు. అంతలోనే ఓ యువ నేతను ప్రసన్నం చేసుకొని మండల స్థాయి పదివికి టికెట్ పొందాడు. ఇంకేముంది జగన్ గాలిలో పదవిని చేపట్టాడు.

**సీన్ కట్ చేస్తే**

2024 మళ్లీ సాధారణ ఎన్నికలు తెలుగుదేశం పార్టీ ఘన విజయం, ముఖ్యమంత్రి పీఠంపై చంద్రబాబు నాయుడు, ఇంకేముంది మనోడికి తెలుగుదేశం పార్టీపై అభిమానం పుట్టుకొచ్చింది. అయ్యయ్యో నేను మొదటినుంచి తెలుగుదేశం పార్టీ నేతలతోనూ ఆ పార్టీ ముఖ్య సామాజిక వర్గం నేతలతోనూ బాగా తిరిగినోన్ని.... మనిషి అయితే వైసీపీ లో ఉన్నాను గానీ... మనసంతా టిడిపిలోనే ఉంది. మీరు ...ఊ... అంటే సభ్యత్వం రెన్యువల్ చేసుకుంటా... మీ పార్టీ పచ్చ కండువా కప్పుకుంటా... బాబ్బ్...బాబు నన్ను తెలుగుదేశం పార్టీలో చేర్చుకోండి. అంటూ బ్రతిమలాడుతున్నాడు ఓ నాయకుడు. ఆ నాయకుడు ఎవరో ఈపాటికి మీకే అర్థమయింటుంది. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఈయన పొడిచింది ఏమి లేదు గాని వాళ్ల వంట ఆవిడకి సభా వేదికపై కూర్చినీ వేసిన ఏమాత్రం మర్యాద తక్కువైనా ఇంత ఎత్తున లేచేవాడు. ఏమనుకున్నావు... నా వర్గానికి చెందిన ఓట్లు ఎన్ని ఉన్నాయి. మండల పదవి కాదు, జిల్లా కుల సంఘం నాయకుల పేరు మోసిన గుత్తకాడుని లంకంత ఇల్లు భూమి, కావలసినంత డబ్బు , అవకాశం రాలేదు కానీ... ఎమ్మెల్యే కావలసినవాన్ని అని విర్రవేగేవాడు. అధికారం పోతేనే ఆయన కుర్చీ ఖాళీ గా మారింది. పార్టీ కార్యక్రమాలకు సైతం డుమ్మా కూడా కొడుతున్నాడు. దాంతో ఈ విషయం మండల వ్యాప్తంగా చర్చనీయాంసమైంది. అప్పట్లో మాయ మాటలు చెప్పి నిజమైన కార్యకర్తలను కాదని పదవి పొందాడు. పార్టీ పోగానే పక్క చూపులు చూస్తున్నాడు. ఇటువంటి వాన్ని భుజాన మోసిందా...అని...వైకాపా కార్యకర్తలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.నువ్వు వద్దు బాబోయ్

ఇదిలా ఉండగా ఈయన రాకను టిడిపి శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాట్లు సమాచారం. ఇక అగ్ర నాయకులైతే ఈయన గురించి అసలు పట్టించుకోవడం లేదంటా... గతంలో ఇలానే ఒక నాయకుడు టిడిపిలో చేరి కడుపు నిండేంతావరకు లబ్ధి పొంది పార్టీ ఫిరాయించిన సంఘటనలు ఉదహరిస్తూ.. స్వామి..ఆ కాంట్రాక్టర్ మాకొద్దు ఆయన వల్ల మన పార్టీకి పైస లాభం కూడా ఉండదు అని తెగేసి చెపుతున్నారంటా... అయినా ఆయన ఆశ వదలకుండా బట్టి విక్రమార్కుడిలా.. పట్టు వదలకుండా వారిని బ్రతిమలాడుతూ తెలుగుదేశం పార్టీలో చేరుతానని ఆ పార్టీ నాయకులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాడంటా... తమ సామాజిక వర్గానికి చెందిన నేతలను పెనుగొండ ప్రాంత తెలుగుదేశం పార్టీ నేతలతోనూ కళ్యాణదుర్గం చెందిన మరో నేతతోను సంప్రదింపులు జరుపుతూ టిడిపిలో చేరి లబ్ధి పొందాలని చూస్తున్నాడు అంటా.. మరి ఏమి జరుగుతుందో మరి కొద్ది రోజులు ఆగాల్సిందే.

# 77 రద్దు కోరుతూ ఆందోళన

## -యువగళం హామీలు అమలు కోసం ఏ ఐ యస్ యఫ్



ఉరవకొండ, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

డిసెంబర్ 30. యువగళ ఓ పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలని కోరుతూ సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణం లోని టవర్ క్లాక్ సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహం ఎదుట వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు హనుమంతురాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ 2100 కోట్లు వసతి దీవెన 1480కోట్లు పెండింగ్ లో ఉన్నాయి తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు సంబంధించి నాలుగు క్వార్టర్ల రూపంలో డబ్బులు జమ అయ్యేవి గత సంవత్సరం విద్యార్థులకు కేవలం ఒక క్వార్టర్ మాత్రమే విడుదల అయ్యి మిగతా మూడు క్వార్టర్లు విడుదల కాలేదని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 9.5 లక్షల మంది విద్యార్థులు డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యను అభ్యసిస్తున్నారు దానిలో ఒక క్వాటర్ ఫీజులు 708 కోట్లు విడుదల చేశారు మూడు క్వాటర్లకు సంబంధించి దాదాపు 2100 కోట్లు విడుదల చేయలేదని ఆరోపించారు.

రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల కాక విద్యార్థులకు కోర్సులు అయిపోయినప్పటికీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాల యాజమాన్యులు మీరు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులకు తెలియజేస్తున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారుగతంలో పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లిస్తేనే మీకు పరీక్షలకు అనుమతి ఇస్తామని కళాశాల యజమానులు తెలియజేస్తున్నారు. అదేవిధంగా ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఇవ్వగలం పాదయాత్రలో అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని పీజీ విద్యార్థులకు ఫీజు రిబర్స్మెంట్ వర్తింప చేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పైబడిన ఇంతవరకు జీవో నెంబర్ 77 పైన మాట్లాడటం లేదని మండిపడ్డారు.

ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థుల కష్టాలు తీర్చాలని పేర్కొన్నారు.

రియంబర్స్మెంట్ కి వసతి దీవెనకి అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థినికి పరీక్షలు రాసేందుకు అనుమతించాలి అదేవిధంగా వారి సర్టిఫికెట్లు కూడా విద్యార్థులకు అందజేయాలనితక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఉన్నటువంటి జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్, వంశీ జిల్లా సహాయ కార్యదర్శి చందు నియోజకవర్గ కోశాధికారి రాజు, ఉపాధ్యక్షులు లెనిన్, రాజేష్ మరియు నియోజకవర్గం నాయకులు సాగర్, రాజేష్, లాలుస్వామి,జగదీష్,సాదిక్, నిరంజన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# స్నేహపూర్వక వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి



యాడికి, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

స్నేహపూర్వక వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలని యాడికి సీఐ ఎం ఈరన్న తెలిపారు. యాడికి మండల ప్రజలందరికీ, పోలీస్ సిబ్బందికి సీఐ ఈరన్న నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలని, జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎవరూ కూడా ర్యాలీలు సభలు ఏర్పాటు చేసుకోకూడదని, రాత్రి ఒంటి గంటలోపే వేడుకలను ముగించాలని ఒంటి గంట తర్వాత ఎవరూ కూడా రోడ్ల పైన తిరగరాదని, కొత్త సంవత్సరం వేడుకలు ఎవరి జీవితాల్లో కుటుంబాల్లో విషాదం మిగిల్చకూడదని, శాంతిభద్రతల విషయంలో ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని, ముఖ్యంగా సెల్ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలను నడపరాదని, ఎక్కువ శబ్దం వచ్చే విధంగా వాహనాలను నడిపిన యెడల వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని, మద్యం మత్తులో అతివేగంగా వాహనాలను నడిపి ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దని, డీజే లకు అనుమతి లేనందున ఎవరు కూడా రోడ్లపై సౌండ్ బాక్సు లను పెట్టి ట్రాఫిక్కు మరియు చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బంది కలగచేయకూడదని, నూతన సంవత్సర శుభాకాంక్షలు పేరిట మహిళలతో అసభ్యంగా ప్రవర్తించకూడదని, మహిళలను బాలికలను ఈవ్ టీజింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలియజేయడం ఏమనగా చిన్న పిల్లలకు మోటార్ సైకిల్ ఇవ్వకుండా, కుటుంబంతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని తెలిపారు, ముఖ్యంగా డాబాలు హోటల్స్ నందు మద్యం సేవించే కొరకు యజమానులు అనుమతించరాదని, యాడికి మండల పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన దయ-ంల్ 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు

# మత్స్యకారుల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

శింగనమల నియోజకవర్గం,గార్లదిన్నె మండలం,పెనకచెర్ల మిడ్ పెన్నార్ డ్యాం లోకి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పథకం కింద చేప పిల్లలను వదిలారు.అనంతరం ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ గతంలో 8 లక్షలు చేప పిల్లలను వదిలితే, కేంద్ర ప్రభుత్వ సహాయంతో కూటమి ప్రభుత్వం తరపున 12 లక్షల చేప పిల్లలను ను డ్యాం నీటిలోకి వదిలి, 350 మత్స్యకారులు కుటుంబీకుల జీవనోపాధి కి అండగా ఉండటం జరిగిందన్నారు.

గత వైసీపీ ప్రభుత్వం మత్స్యకారుల వృత్తి పట్ల నిర్లక్ష్యం చేసిందని,చేపలు పట్టే వలలు, చిన్నపాటి పడవలు, ఇతర పనిముట్లను రాయితీ కింద వైసీపీ ప్రభుత్వం అందజేయలేదని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

కూటమి ప్రభుత్వం జాలర్ల ను ఆదుకుంటుందని,గత టీడీపీ హయాంలో మత్స్యకారులు కు ఆదరణ పథకం కింద పనిముట్లు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దక్కుతుందన్నారు.కూటమి ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. గత టిడిపి హాయంలో ఇదే డ్యామ్ వద్ద పర్యాటక కేంద్రంగా ఉండేదని ప్రజలకు బోటింగ్,గెస్ట్ హౌస్ తదితర వినోద కార్యక్రమాలు అందుబాటులో ఉండేవి. వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఇప్పుడు అవి ఏవి ఇక్కడ కనిపించలేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వ సహకారంతో తిరిగి వాటిని త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.అలాగే మత్స్యకారులు పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు..

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పించిన ప్రజా సంఘాల నాయకులు



కూడేరు, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని సోమవారం రోజు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో సిపిఎం, సిపిఐ ,ఎంఆర్పిఎస్, సిపిఐ ,ఎంఎల్ న్యూడెమోక్రసీ కాంగ్రెస్ పార్టీ ల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి నిరసన తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి ఎంఆర్పిఎస్ నాయకులు లక్ష్మన్న మాట్లాడుతూ శీతాకాలపు పార్లమెంట్ సమావేశాలు సందర్భంగా రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజలకు దిక్సూచి అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమానపరిచే విధంగా కించపరిచే పద్ధతిలో హేళన చేస్తూ అంబేద్కర్ అంబేద్కర్ అనే దానికంటే రామా రామా అంటే ఏడు జన్మల స్వర్గానికి పోతారంటూ చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.

దేశం స్వాతంత్రం కోసం అనేక కులాలు అనేక మతాలు అనేక ప్రాంతాలు కలసికట్టుగా ఐకమత్యంతో అన్నదమ్ముల వలె పోరాటం చేసి స్వాతంత్రం సాధించుకున్నారన్నారు. అలాంటి పోరాటంలో బిజెపి కానీ ఆర్ఎస్ఎస్ గాని ఎక్కడ కూడా ఒక రోజు కూడా ఆ స్వతంత్ర పోరాటంలో పాల్గొనలేదన్నారు. కనీసం మూడు రంగుల జెండాను కూడా అంగీకరించలేనటువంటి బిజెపి మతోన్మాదం పార్టీ ఈరోజు దేశం కోసం జాతుల కోసం మన భారత రాజ్యాంగాన్ని రచించి వాటి అమలు కోసం పెద్ద ఎత్తున కృషి చేసినటువంటి మహా మేధావి అయినటువంటి అంబేద్కర్ గారిని ఆ రకంగా మాట్లాడం సిగ్గుచేటని వీటిని ఇప్పటివరకు కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు నోరు మెదపకుండా మౌనం పాటించడం సిగ్గుచేటు అని చెప్పి తెలియజేస్తున్నాం మనువాద సిద్ధాంతం తో మూడు నమ్మకాలు పేరుతో ఆచారాలను పేదల మీద రుద్ది ఆ రకంగా పేదల సమైక్యతను దెబ్బతీసే విధంగా సాంప్రదాయ పద్ధతులను కించపరిచే విధంగా చేసినటువంటి అమిత్ షాను వెంటనే భర్త ఆఫ్ చేసి బిజెపి పార్టీ సభ్యత్వం నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు రానున్న కాలంలో మూఢనమ్మకాలు అంటరానితనం కులవివక్షకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు దళిత సంఘాలు ప్రజా సంఘాలు కలిసి వచ్చే రాజకీయ పార్టీలను ఐక్యం చేసుకొని వాటి పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కరీము వెంకటేశు ఈశ్వరయ్య అక్కలప్ప రామక్క అరుణమ్మ సిపిఐ మండల నాయకులు రమణ అంజనప్ప మల్ల రాయుడు ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మన్న రాజు వెంకటేశులు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు సంజప్ప కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ నారాయణస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోమ్ మంత్రి పదవి నుంచి తొలగించాలని

## తాడిపత్రి పట్టణ సిపిఐ సమితి ఆధ్వర్యంలో నిరసన!



తాడిపత్రి, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

తాడిపత్రి పట్టణ సిపిఐ సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్,అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర హోమ్ మంత్రి పదవి నుంచి తొలగించాలని నిరసన!

తాడిపత్రి పట్టణ సిపిఐ కార్యదర్శి చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ! భారతదేశం లోని భూమి మీద జీవనం ఉన్న ప్రతి జీవికి మానవులు, జంతువులు, వృక్షాల కు హక్కులు కల్పిస్తూ రాజ్యాంగం సృష్టించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని పార్లమెంటు సమావేశాలలో హోం మంత్రి అమిత్ షా గారు అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణం! దేవుని భక్తి ఉంటే అది వారి వారి వ్యక్తిగతం, నిజంగా దేవుడు వల్ల న్యాయం జరిగితే న్యాయస్థానాలే ఉండేవి కావు.

స్త్రీలకు సమాన హక్కులు కల్పించే బిల్లును పార్లమెంట్లో పాస్ కాకపోవడంతో నిరసనగా డాక్టర్ బి.ఆర్,అంబేద్కర్ గారు క్యాబినెట్ పదవికి రాజీనామా చేశారు. అలాగే గాంధీ గారు పన్నులు (ట్యాక్స్) ఎవరైతే కడతారో వారికి మాత్రమే ఓటు హక్కు ఇవ్వాలి , నెహ్రు గారు రాజు కుటుంబీకులకు మరియు 100 ఎకరాల భూమున్న వారికి మాత్రమే ఓటు హక్కు ఇవ్వాలి, వల్లభాయ్ పటేల్ గారు డిగ్రీ చదివిన వారికి మాత్రమే ఓటు హక్కు ఇవ్వాలి అని చెప్తే డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ గారు మాత్రం హిందువు, క్రిస్టియన్, ముస్లిం అని కాదు, ఎస్సి,ఎస్టి,బిసి, అని కాదు, 18 ఏళ్ల వయసు నిండిన వారి నుంచి వయోవృద్ధుల వరకు ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఆయన కల్పించిన ఓటు హక్కుతోనే మీరు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైనారు. ఆయన ఇచ్చిన రాజ్యాంగం గ్రంథం పై ప్రమాణం చేసి మంత్రివి అయినారు. ఆయన ఇచ్చిన ఓటు హక్కుతో మంత్రి అయిన మీరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించినందుకు భారత దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి మంత్రి పదవికి రాజీనామా చేయాలని చెప్పి వామపక్ష పార్టీల ఆధ్వర్లో డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. కార్యక్రమంలో నాగేంద్ర,రమణ,రమంజి,రత్నామయ్య, నాయక్, అబ్రహం,రామకృష్ణ, సంజప్ప,సేక్షా,లాలు, అజీవాలి, తదితరులు పాల్గొన్నారు.

## టెంకాయలు అమ్ముకొను హక్కు వేలం వాయిదా



ఆత్మకూరు, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం , పంపనూరు గ్రామములో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు ఈరోజు సాయంత్రం 4 గంటలకు దేవస్థానము ఆవరణలో జరగవలసిన టెంకాయలు అమ్ముకొను హక్కు బహిరంగ వేలము కార్యక్రమము కొన్ని అనివార్య కారణాల వలన వాయిదా వేయడమైనది. తిరిగి ఈ బహిరంగ వేలము తేది 6-1-2025, సోమవారం మధ్యాహ్నం 4-00 గం ఎఎ కు నిర్వహించబడును. ఈ వేలము హిందు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల బి .బాబు సమక్షంలో నిర్వహించబడును.

## విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన లింగం శెట్టి సందీప్



కూడేరు, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామానికి చెందిన లింగంశెట్టి సందీప్ వయస్సు 35 తోటలో 11 కె.వి విద్యుత్ వైర్లకు టెంకాయ చెట్టు, పట్ట వైర్లు మీద పడిందని టెంకాయ చెట్టు పైకి ఎక్కి పట్టను కొట్టడంతో కరెంట్ షాక్ తగలి క్రింద పడిపోయాడు. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## పేదలకు అన్నదానం



గుంతకల్లు, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని మదీనా ఆర్చ్ వద్ద అక్కడి ముస్లిం మైనారిటీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మిలాదిన్ నబి పండుగ సందర్భం గా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ దైనందిన జీవితంలో రోజువారీ ఆదాయంలో పేదలకు అన్నదానం చేయడానికి కొంత సొమ్మును కమిటీ పొగుచేసి ప్రతి ఏటా మిలా దిన్ నబి పండుగకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.


## అసత్యాలు మాని హామీలు అమలు చేయాలి: మేయర్




అనంతపురం, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసత్యాలు మాని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుపై దృష్టి సారించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కూటమి నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు పట్టించుకోలేదన్నారు. కూటమి నేతలు హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే దాడులు, దౌర్జన్యాలు, కక్ష సాధింపులు చేస్తున్నారని విమర్శించారు.

## అనంత పోలీసుల గ్రీవెన్స్ కు 74 ఫిర్యాదులు



అనంతపురం, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కు 74 ఫిర్యాదులు వచ్చినట్లు కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబు పేర్కొన్నారు. పోలీస్ కానిస్టేబుళ్ల అభ్యర్థులకు ఈవెంట్స్ జరుగుతుండటంతో ఎస్పీ జగదీశ్ ఆదేశాల మేరకు ఫిర్యాదులు స్వీకరించినట్లు వెల్లడించారు. బాధితులతో మాట్లాడి సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదులు పంపినట్లు తెలిపారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి





యాడికి, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని యాడికి ఎస్సై రమణ, యాడికి మండల డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు సూచించారు. యాడికి మండలం కమలపాడు గ్రామంలో సోమవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ అంటరానితనాన్ని నిర్మూలించాలని, ప్రజలకు సంబంధించిన పౌర హక్కులపై వారికి అవగాహన కల్పించారు, ఎస్సై రమణ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ ను పట్టించుకోవద్దని, అలాగే గ్రామాల్లో ఐకమత్యంతో కలిసిమెలిసి ఉండాలని, గొడవలకు అల్లర్లకు దూరంగా ఉండి పిల్లలను ఉన్నత చదువులు చదివించుకోవాలని, ముఖ్యంగా మహిళా చట్టాలను తెలుసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంబగిరిస్వామి, ఉపసర్పంచ్ జల్లా సుగుణ, టిడిపి నాయకుడు జల్లా గంగిరెడ్డి, సచివాలయ మహిళా పోలీస్ ఇంద్రజ, వీఆర్వో గంగన్న, సర్వేయర్ మౌలాలి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ దివ్య, అంగన్వాడి సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కూడేరు ఐకెపిలో కిశోరి వికాసం పై అవగాహన కల్పించిన సిడిపిఓలు





కూడేరు, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది మరియు మహిళా సంరక్షకులతో కిశోరి వికాసం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి మాట్లాడుతూ సమాజంలో మహిళలలో రక్తహీనత, లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని అందిస్తూ మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అలాగే వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే వారికి ఎప్పటికప్పుడు మందులను అందించాలని అలాగే పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలను అరికట్టాలని బాల్యవివాహాలను చేసుకోవడం ద్వారా చాలా అనర్ధాలు జరుగుతాయి. మానసిక ఎదుగుదలలేకుండ ఆగిపోవడం జరుగుతుంది. ఆరోగ్య పరిస్థితిలో కూడా దెబ్బతింటాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీనుగు లలితమ్మ, ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎల్లమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు - సర్కిల్ ఇన్స్పెక్టర్



కూడేరు, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

కూడేరు మండల స్థానిక మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఎస్పీ ఆదేశాల మేరకు ప్రజలు, యువకులు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సిఐ రాజు సూచించారు, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన చట్టపరంగా చర్యలు తప్పవని సీఐ రాజు అన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడపడం, ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్ రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కూడళ్ల రహదారులలో డ్రంకెన్ డ్రైవ్, ఆకస్మిక తనిఖీలతో పాటు 31 రాత్రి నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మాపై జిల్లా అధికారులు పోలీసు అధికారులకు సూచించారన్నారు. ముఖ్యముగా యూత్ ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టా వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనకుండా తల్లిదండ్రులు కూడా తమ తగు జాగ్రత్తలు తెలియజేయాలని ఆయన మండల ప్రజలను కోరారు,

## ఎస్సీ కులగణనలో జరిగిన తప్పులను సరిచేయాలని ఆదోని సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం విలీనం



ఆదోని, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

ఎస్సి కులగణానలో జరిగిన తప్పులను పరిష్కరించాలని ఆదోని సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, మాదిగ వ్రాయు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో ఎస్సీ కులగణన జియోను తప్పుడుగా ఉన్నాయి కురువాలు మాదాసి కురువ మాదారి కురవాలమని ఎస్సీలుగా అక్రమంగా సర్టిఫికెట్లు తీసుకోవడం జరిగింది, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురువలు ఉన్నారు కానీ మాదాసి కురువ మాదారి కురువలో లేరు తక్షనాకి ఆ సర్టిఫికెట్లను రద్దు చేపించి మాల మాదిగలను కొంతమంది అధికారులు అది సత్య కులాలు వారి మాటలు విని క్రిస్టియన్లని గుర్తిస్తున్నారు మాదిగలు ఎంప్లాయ్ గా తీసుకున్న ఎంప్లాయ్ గా ఇల్లు లేకున్నా వారికి ఉన్నాయని తప్పుడుగా నమోదు చేస్తున్నారు వెంటనే వాటిని కూడా రద్దు చేపించి షెడ్యూల్ట్ కులాలు వారిని గుర్తించాలని అలాగే క్రిమిలియార్ వర్ధింప చేసే దిశగా ఎస్సీ వర్గీకరణను త్వరగా ఆమోదించాలని కృషి చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ అధికారం అయినా తప్పుడు కులగణలను చేపడితే అను సానిక పోలీస్ స్టేషన్ లోనే వెళ్లి క్రిమినల్ కేసులు నమోదు చేశామని తెలిపారు ఇట్లు ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని మండల అధ్యక్షులు గుమ్మాల రాజేంద్ర మాదిగ మరియు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గం ఇంచార్జ్ మాదాసుల రాజబాబు మాదాసుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు...

## అధిక వడ్డీ ఆశ చూపి.. నిండా ముంచి




కళ్యాణదుర్గం, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

అధిక వడ్డీ ఆశ చూపి నిండా ముంచారు ఘరానా అన్నాతమ్ముళు .. దీంతో బాధితులు లబోదిబోమంటున్నారు. వివరాలు.. కళ్యాణదుర్గం మండలంలోని బాల వెంకటాపురం గ్రామానికి చెందిన ఖాసీం వలి, ఇమామ్ వలి అన్నాతమ్ముళ్లు. అదే గ్రామానికి చెందిన దాదాపు 150 మందికి అధిక వడ్డీ ఆశ చూపి రూ.5 కోట్ల అప్పు తీసుకున్నారు. మొదట్లో ఇచ్చిన అప్పును చెప్పినట్లుగానే చెల్లించడంతో చాలా మంది డబ్బు సమర్పించుకున్నారు. ఈ క్రమంలోనే నాలుగు నెలల క్రితం ఖాసీం వలి, ఇమామ్ వలీలు తమ కుటుంబసభ్యులతో కలిసి అనంతపురానికి మకాం మార్చారు. అప్పు ఇచ్చిన వారందరికీ ఐపీ నోటీసులు పంపారు. దీంతో బాధితులు తమకు న్యాయం చేయాలంటూ ఆదివారం కళ్యాణదుర్గం రూరల్ పోలీసుస్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఇచ్చిన సొమ్ముతో ఖాసీం, ఇమామ్‌లు 2 కేజీల వరకూ బంగారం, అనంతపురంలో ఇళ్లు, ఫ్లాట్లు కొన్నారని వాపోయారు. అప్పు ఇచ్చిన వారిలో అ2ధిక శాతం రైతులు, గొర్రెల కాపరులు, డ్వాక్రా మహిళలు, కూలీలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు కన్నీరుమున్నీరయ్యారు. పోలీసులే తమకు న్యాయం చేయాలని కోరారు.

## ఉరవకొండ ఎస్ యఫ్ ఐ మండల నూతన కమిటీ ఏర్పాటు




ఉరవకొండ, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

18 మందితో మండల నూతన పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు నందు కార్యదర్శి హరున్ రషీద్ ఉపాధ్యక్షులుగా రాజేష్ ,వెంకీ, సాగర్,అభి,సహాయ కార్యదర్శి నవీన్, అశోక్, సురేష్ ,కమిటీ సభ్యులుగా, 12మంది ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎస్ యఫ్ ఐ జిల్లా అధ్యక్షులు సిద్దార్థ తెలిపారు

అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ...

రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, పిలుపుతో పాటు ఉరవకొండ పట్టణంలో ,ఐటిఐ నూతన భవనం ఏర్పాటుపై విద్య రంగ సంస్థల కోసం భవిష్యత్తులో ఉద్యమాలు నిర్వహిస్తాం , నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా, విద్యా సంస్థలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, స్థానిక విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని ఎస్ యఫ్ ఐ సిద్ధార్థ తెలిపారు

## రహదారులే గ్రామీణ అభివృద్ధికి చిహ్నాలు: మంత్రి



పెనుగొండ, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

రహదారులు గ్రామీణ అభివృద్ధికి చిహ్నాలని మంత్రి సవిత పేర్కొన్నారు. సోమవారం పెనుగొండ మండలం నాగులూరు గ్రామంలో చెరువు కట్ట వద్ద నుండి చెన్నాపురం క్రాస్ రోడ్డు వరకు రూ 75 లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మంత్రి సవిత పరిశీలించారు. అదేవిధంగా ఎన్నో సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకోని గ్రామీణ రహదాలనురహదారులను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## డాక్టర్ అవార్డు గ్రహీతకు సన్మాన కార్యక్రమం



హిందూపురం, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షిలో వీరభద్ర స్వామి పుణ్యక్షేత్రము చతుర్వేది, హెచ్ఆర్ సిసిఐ, ఇతర సభ్యులు కలిసి సోమవారం డాక్టరేట్ గ్రహీత చెరుకూరి గంగులయ్యకు, వారి సతీమణికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుడిబండ ప్రిన్సిపాల్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గొల్లపల్లి నాగేంద్ర, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ వారు పాల్గొన్నారు.

## హంద్రీనీవా రైతులతో అఖిల పక్ష సమావేశం నిర్వహించండి




అనంతపురం, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

హంద్రీనీవా కాలువకు కాంక్రీటు వేసే పనులపై ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని అనంతపురం జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ శివ నారాయణ శర్మను సీపీఐ నాయకులు కోరారు. సోమవారం కలెక్టర్లో జరిగిన ప్రజాదర్బార్లో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీశ్ వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ... కాలువకు కాంక్రీటు వేస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారన్నారు.

## వైయస్సార్ ప్రమాద భీమా అందజేత



ఉరవకొండ , డిసెంబర్ 30 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో వైయస్సార్ ప్రమాద భీమా పంపిణీ చేశారు. కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. కడవలకుంట సుంకన్న భార్య వెంకటలక్ష్మి కు రాష్ట్ర ప్రభుత్వం తరపున వైయస్సార్ భీమా కింద 10 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పెన్నహోబిలం ఆలయ ఛైర్మన్ రాకెట్ల అశోక్ కుమార్, నాగరాజు, గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగభూషణ, పావని రామాంజీనమ్మ తదితరులు పాల్గొన్నారు.

AP 4PG 31 12 2024 tuesday qxp_Layout 1 30-12-2024 10:29 PM Page 3











# అధిక రక్తపోటును అదుపులో ఉంచాలా? పాలలో ఇది కలుపుకొని తాగండి



ప్రపంచంలో అధిక శాతం మంది హైపర్ టెన్షన్ లేదా హైబీపీతో బాధపడుతున్నట్టు అంచనా. చాలామందిలో హై బీపీ తీవ్ర స్థాయికి చేరుకునే వరకు పట్టించుకోరు. ఆ తర్వాత వైద్యుడు వద్దకు పరుగులు తీస్తారు. తలనొప్పి, జ్వరం, ఒళ్ళు నొప్పులు, దగ్గు వంటివి బీపీ పెరిగితే కనిపించే లక్షణాలు. ఒకప్పుడు వయసు పెరిగాక మాత్రమే హైబీపీ వచ్చేది. ఇప్పుడు 18 ఏళ్ల వయసు నుంచి కూడా హైపర్ టెన్షన్ లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి హైబీపీ ఉంటున్నట్టు వైద్యుల అంచనా.

ఇది ఎందుకు వస్తుందో కచ్చితంగా చెప్పలేము. వంశపారంపర్యంగా కూడా హైపర్ టెన్షన్ వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆధునిక కాలంలో ఆరోగ్యకరమైన ఆహారం తినడం తగ్గించేసింది యువత. ప్రాసెస్డ్ ఫుడ్, పిజ్జాలు, బర్గర్లు, నిల్వచేసిన మాంసం, కూల్ డ్రింకులు, ఫ్రిజ్ లో ఎక్కువ కాలం నిల్వ చేసిన పదార్థాలు తినడం వల్ల కూడా హైబీపీ వస్తున్నట్లు అంచనా. ఉప్పు అధికంగా వాడడం వల్ల హై బీపీ త్వరగా వచ్చేస్తుంది. టెన్షన్ కూడా హైబీపీ వచ్చే అవకాశాన్ని పెంచుతున్నట్టు వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ లో ఎక్కువగా తిరిగేవారు ఈ టెన్షన్ బారిన పడుతున్నారు.

ఆయుర్వేదం ప్రకారం అధిక రక్తపోటు వాత, పిత్త, కఫ అనే మూడు దోషాలలో అసమతుల్యత వల్ల వస్తుంది. శరీరంలో టాక్సిన్స్ చేరడం, చెడు జీవనశైలి, వ్యాయామం లేకుండా నిశ్చలంగా ఉండడం, జీవక్రియ సరిగా జరగకపోవడం వంటివి కూడా అధిక రక్తపోటుకు కారణాలు. అయితే ఆయుర్వేదంలో అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచే ఒక అద్భుత ఔషధం ఉంది.

ఇదొక్కటి చాలు

హైబీపీ బారిన పడినవారు దాన్ని అదుపులో ఉంచాలనుకుంటే ఆయుర్వేదం చిట్కాను సూచిస్తోంది. ప్రతిరోజు ఉదయం పాలలో రెండు మూడు గ్రాముల అర్జున బెరడు పొడిని కలుపుకొని తాగాలి. ఇది రక్తపోటును తగ్గించడమే కాదు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే శక్తివంతమైన ఔషధం.

దీన్ని ఎలా చేయాలంటే

ఈ పానీయాన్ని ఇంట్లో సులభంగా చేసుకోవచ్చు. ముందుగానే అర్జున చెట్టు బెరడు పొడిని కొని ఇంట్లో పెట్టుకోవాలి. ఒక కప్పు పాలను మరిగించి గోరువెచ్చగా ఉన్నప్పుడు ఈ పొడిని వేయాలి. ఇలా రోజుకు రెండుసార్లు ఈ పాలను తాగడం వల్ల మార్పు మీకే కనిపిస్తుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. అలాగే తాజా ఆకుకూరలు, కూరగాయలు తింటూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. దీని వల్ల రక్తపోటు పెరగదు. అర్జున చెట్టు ఎక్కడైనా కనిపిస్తే దాని బెరడు ఒలిచి ఎండబెట్టుకుని పొడి చేసి దాచుకోండి.

# భోజనం తర్వాత ఇలా చేయాలంటున్న ఆయుర్వేదం - శతపల్లి అంటే?

చురుగ్గా ఉండేందుకు కేవలం తినే భోజనం మాత్రమే కాదు, తిన్న తర్వాత చేసే పనుల మీద కూడా శ్రద్ధ పెట్టాలని ఆయుర్వేదం చెబుతోంది. మనదేశానికి చెందిన పురాతనమైన శతపల్లి అనే ఒక కాన్సెప్ట్ ఉంది. దీని ప్రకారం భోంచేశాక షికారుకు వెళ్లమని చెబుతున్నారు. అలాగే భోజనం తర్వాత 100 అడుగులు నడవాలనే సూచన కూడా ఉంది. దీనిని షట్పావళి అంటారు. నితికా కోహ్లీ అనే ఆయుర్వేద డాక్టర్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా దీనిపై పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు.



పూర్వకాలం నుంచి జీర్ణక్రియకు తోడ్పడే మంచి అలవాటుగా షట్పావళి రుజువైంది. భోజనం చేసిన తర్వాత 100 అడుగుల దూరం నడవడం జీర్ణవ్యవస్థకు చక్కని అలవాటుగా పరిణమిస్తుందని నితికా కోహ్లీ అంటున్నారు. వాకింగ్ లేదా జాగింగ్ శరీరాన్ని ఫిట్ గా ఉంచే మంచి వ్యాయామంగా నిపుణులు చెబుతున్నారు. కేవలం ఫిట్ గా ఉండడం బరువు అదుపులో పెట్టుకోవడం మాత్రమే కాదు ఇది జీర్ణవ్యవస్థను కూడా క్రమశిక్షణలో ఉంచుతుంది. భోజనం తర్వాత వంద అడుగులు నడవడం వల్ల కలిగే లాభాల గురించి మరో ఆయుర్వేద నిపుణులు డాక్టర్ శ్రీవాస్తవ వివరించారు

జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది.

భోజనం తర్వాత నడిస్తే ఎక్కువ కాలరీలను బర్న్ చెయ్యడం సాధ్యమవుతుంది.

రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.

ట్రైగ్లిజరాయిడ్ల నియంత్రణకు తోడ్పడుతుంది.

తీసుకున్న ఆహారంలోని పోషకాలు కూడా త్వరగా శరీరానికి అందుతాయి.

డయాబెటిస్‌తో బాధపడుతున్నవారు భోజనం తర్వాత చిన్నగా నడిస్తే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉన్నట్టు స్పోర్ట్స్ మెడిసిన్ అనే జర్నల్ లో పేర్కొన్నారు. ఆయుర్వేదంలో సూచించిన ఈ పురాతన చిట్కా శట్పావళి చాలా ప్రయోజనకర ప్రక్రియ. భోజనం తర్వాత నిద్రపోయే అలవాటు ఉంటుంది చాలా మందిలో. అది శరీరంలో కఫం, కొవ్వు పెరగడానికి కారణం అవుతుంది. అంతేకాదు జీర్ణక్రియ కూడా నెమ్మదిస్తుంది. భోజనం తర్వాత వెంటనే నీళ్లు తాగడం కూడా జర్ణక్రియ నెమ్మదించడానికి కారణం కావచ్చని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అంతేకాదు ఈ అలవాటు బరువు పెరగడానికి కూడా కారణం అవుతుందట. భోజన సమయంలో లేదా భోజనం తర్వాత వెంటనే నీళ్లు తాగకూడదు. రెండు భోజనాల విరామ సమయంలోనే నీళ్లు తాగడం మంచిదనేది నిపుణుల సూచన.

# శెనగపిండి కోవా, చూస్తేనే నోరూరిపోతుంది

శెనగపిండి అనగానే అందరికీ గుర్తొచ్చేవి పకోడీలే, బజ్జీలే. కానీ వీటితో తీయటి కోవాలు కూడా తయారు చేయచ్చు. కోవాల పేరు చెబితేనే నోరూరిపోతుంది చాలా మందికి. పాలను విరగ్గొట్టి చేసే కోవాలే అధికంగా తింటూ ఉంటారు. ఈసారి శెనగపిండితో వండి చూడండి, చాలా టేస్టీగా ఉంటాయి. ఒక్కసారి తింటే మళ్లీ మళ్లీ తినాలపిస్తుంది. నోరూరిపోవడం ఖాయం.



కావాల్సిన పదార్థాలు

శెనగపిండి - ఒక కప్పు
పాల పొడి - పావు కప్పు
నెయ్యి - అర కప్పు
కొబ్బరి తురుము - అర కప్పు
పంచదార పొడి - ముప్పావు కప్పు
పాలు - ఒక కప్పు

తయారీ ఇలా

1. ముందుగా స్టవ్ మీద కళాయి పెట్టి అర స్పూను నెయ్యి వేయాలి. అందులో శెనగపిండి వేసి వేయించాలి.
2. అవి కొంచెం రంగు మారాక మరికొంచెం నెయ్యి వేసి కలపాలి. రెండు మూడు నిమిషాలు వేయించాలి.
3. అందులో పాల పొడి, కొబ్బరి తురుము వేసి వేయించాలి.
4. అన్నింటినీ బాగా కలిసేలా గరిటెతో కలపాలి.
5. రెండు నిమిషాలు తరువాత పాలు వేసి బాగా కలపాలి.
6. రెండు మూడు నిమిషాలు వేయిస్తే కళాయి అడుగు నుంచి మిశ్రమం వదిలి అంతా కలిపి ఓ ముద్దలా మారుతుంది.
7. ఇప్పుడు పంచదార పొడి వేసి కలపాలి.
8. పంచదార కరిగి ఆ మిశ్రమంలో కలుస్తుంది. రెండు మూడు స్పూన్ల నెయ్యి కూడా వేసి కలపాలి.
9. మిశ్రమం దగ్గరగా కోవాలా అయ్యే వరకు ఉంచి మంటను కట్టేయాలి.
10. మిశ్రమం కాస్త చల్లారాక చేతికి నెయ్యి రాసుకుని కోవాలా ఒత్తుకోవాలి.
11. మీకు కావాలనుకుంటే నట్స్ ను కూడా కలుపుకోవచ్చు. కోవాపై ఒక బాదం పప్పునో, జీడిపప్పునో పెట్టుకోవచ్చు.

శెనగపిండి ఉపయోగాలు...

శెనగపిండితో చేసే వంటకాలు అధికంగా పకోడీలు, బజ్జీలు, మోతిచూర్, బేసన్ లడ్డూలే. కానీ కోవా కూడా చేయొచ్చని తెలుసా? ఇది చాలా టేస్టుగా ఉంటుంది. శెనగపిండి మితంగా తింటే చాలా మంచిది కూడా. ఒక శెనగపిండి ద్వారా 356 కేలరీల శక్తి అందుతుంది. ప్రొటీన్లు, కార్బోహేడ్రేట్లు, విటమిన్ బి6, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్ కూడా అందుతుంది. అన్నట్టు ఇది గ్లూటెన్ ఫ్రీ కూడా. కాబట్టి గోధుమల కన్నా మంచిదనే చెప్పుకోవాలి. దీని గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా తక్కువ. కాబట్టి డయాబెటిక్ రోగులకు కూడా మేలే జరుగుతుంది. ఇందులో ఉండే పీచు పదార్థాలు గుండెకు ఎంతో మేలు చేస్తుంది. శెనగపిండితో చేసిన వంటకాలు తినడం వల్ల బరువు కూడా పెరగరు. అలెర్జీలు కూడా రావు. ఏవైనా అలెర్జీలు ఉన్న వారు శెనగపిండి తో చేసే వంటకాలు తినడం వల్ల వారికి ఆ లక్షణాలు తగ్గుతాయి. రక్తహీనత ఉన్న వారికి శెనగపిండి మంచి ఎంపిక. ఇది రక్తహీనత సమస్యను తగ్గిస్తుంది. రక్తపోటును నివారిస్తుంది. ఇది ఎదిగే పిల్లలకు చాలా అవసరం. దీనిలో గ్రోత్ హార్మోన్లు అధికం.

# టేస్టీ టమాటో పులావ్, పిల్లలకు బెస్ట్ ఫుడ్

టమోటాలతో సింపుల్ గా చేసే వంటకాలలో టమోటా పులావ్ ఒకటి. దీని రుచి అదిరిపోతుంది. పిల్లలకు ఇది బెస్ట్ ఫుడ్ అని చెప్పుకోవచ్చు. లంచ్ బాక్సుకు ఇది మంచి రెసిపీ. పిల్లలు, పెద్దలు ఇద్దరికీ మంచి ఫుడ్ ఇది. వండడం కూడా చాలా సులువు. అరగంటలో ఇది రెడీ అయిపోతుంది. దీన్ని తింటే ఫుల్ మీల్స్ తిన్నట్టే ఉంటుంది. అది కూడా వేడివేడిగా తింటే ఆ రుచే వేరు

కావాల్సిన పదార్థాలు, బాస్మతి బియ్యం - రెండు కప్పులు
టమోటా ముక్కలు - ఒక కప్పు,ఉల్లిపాయ - ఒకటి
నెయ్యి - రెండు స్పూనులు, కారం - ఒక స్పూను
పసుపు - అర స్పూను, ఉప్పు - రుచికి సరిపడా
కొత్తిమీర తరుగు - నాలుగు స్పూన్లు, నూనె - నాలుగు స్పూన్లు
కరివేపాకులు - గుప్పెడు, జీడిపప్పులు - ఎనిమిది
అల్లం తరుగు - ఒక స్పూను, వెల్లుల్లి తరుగు - ఒక స్పూను
పచ్చిమిర్చి - రెండు, గరం మసాలా - ఒక స్పూను

తయారీ ఇలా

1. బియ్యం బాగా కడిగి పొడిగా వచ్చేలా అన్నం వండి పక్కన పెట్టుకోవాలి. కాస్త నూనె వేసి వండితే అన్నం పొడిగా వస్తుంది.

2. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి. ఉల్లిపాయ తరుగు, పచ్చిమిర్చి, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు వేసి వేయించాలి.

3. టమాటో ముక్కలు వేసి కలపాలి. మూత పెడితే టమాటోలు బాగా మగ్గుతాయి.

4. పసుపు, ఉప్పు, కారం వేసి బాగా కలపాలి. అన్ని ఉడికాక గరం మసాలా పొడి వేయాలి.

5. అందులో ఒక స్పూను నెయ్యి కూడా వేస్తే మంచి టేస్టు వేస్తుంది.

6. అందులో వేయించిన జీడిపప్పులు, కొత్తిమీర తరుగు కూడా వేసి కలపాలి.

7. ఇప్పుడు ఉప్పు కూడా వేసి బాగా కలపాలి.

8. స్టవ్ కట్టేసి అందులో ఉడికిన అన్నాన్ని వేసి కలపాలి. కలిపేటప్పుడు ముద్దయ్యేలా కాకుండా పొడిపొడిగా కలపాలి.

9. అంతే టమోటా పులావ్ రెడీ అయినట్టే.

టమోటా ప్రయోజనాలు...

1. టమోటాలు చర్మం, జుట్టుకు ఎంతో మంచివి. ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది క్యాన్సర్ రాకుండా అడ్డుకుంటుంది.
2. మధుమేహులు టమోటాలను తినడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. ఇందులో ఉండే క్రోమియం ఉండడం వల్ల చక్కెర స్థాయిలు తగ్గుతాయి.
3. ఇవి మీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తుంది.
4. ఇందులో ఉండే లైకోపీన్ ప్రొస్టేట్, పొట్ట, కొలొరెక్టల్ క్యాన్సర్ వంటివి రాకుండా అడ్డుకుంటుంది. క్యాన్సర్ కణాల పెరుగుదలను ఇది అడ్డుకుంటుంది.




AP 4PG 31 12 2024 tuesday qxp_Layout 1 30-12-2024 10:29 PM Page 4



# నా షేప్‌లతోనే షేక్ చేస్తా అంటున్న మృణాల్.. ఒకప్పుడు వణికిపోయేదట





ఒక్క నార్త్‌లోనే కాకుండా సౌతిండియన్ సినిమా దగ్గర కూడా మంచి ఫేమ్ ఉన్న హీరోయిన్స్ ఒకింత తక్కువే ఉంటారని చెప్పాలి. కెరీర్‌లో తొలుత హిందీ ఇండస్ట్రీలో పరిచయం అయ్యినప్పటికీ తెలుగులో వచ్చి సూపర్ సక్సెస్ అయ్యిన హిందీ బ్యూటీల లిస్ట్ తీస్తే ఈ మధ్యకాలంలో ఒక్క మృణాల్ ఠాకూర్ తప్ప మరో పేరు కనిపించదు. ఇలా మృణాల్ తెలుగులో అడుగు పెట్టిన మొదటి సినిమాతోనే స్టార్ అయ్యిపోయింది. తన మార్క్ ప్రెజెన్స్ అందంతో "సీతారామం"లో తెలుగు ప్రేక్షకులను అలరించింది. అయితే ఇందులో ఎంతో హెూమ్లీగా కనిపించినప్పటికీ మృణాల్ ఠాకూర్‌లో యువతని రెచ్చగొట్టే హాట్ షేడ్ కూడా ఉంది. ఆ సినిమా తర్వాత మృణాల్ ఇచ్చిన అందాల విందు కూడా అంతా ఇంతా కాదు. ఇలా మృణాల్ ఠాకూర్ తన సోషల్ మీడియాలో పెట్టె పలు హాట్ పిక్స్ ఇంటర్నెట్‌ని షేక్ చేస్తాయి.

అయితే తనపైనా బాడీ షేమింగ్ సహా పలు విమర్శలు లేకపోలేదు. మృణాల్ ఠాకూర్ స్కిన్, తన ఆకృతిపై చాలా కామెంట్స్ సోషల్ మీడియాలో గతంలో వచ్చాయి. కానీ నెమ్మదిగా దానినే మృణాల్ ప్లస్ గా మార్చేసుకుంది. మరి ఇటీవల ఆమె పాల్గొన్న పాడ్ కాస్ట్ నుంచి తన ఇంట్రెస్టింగ్ కామెంట్స్ ఇపుడు వైరల్ అవుతున్నాయి. తాను బ్యూటీ స్టాండర్డ్స్‌ని మారుస్తానని స్ట్రాంగ్‌గా చెబుతుంది. అదెలా అంటే నా బాడీ కర్వ్స్ తోనే మారుస్తా అని చెబుతుంది. గతంలో నా బాడీ విషయంలో కొన్ని రకాల డ్రెస్‌లు వేసుకోవాలి అంటే చాలా భయపడేదాన్ని కానీ ఇపుడు దానినే ప్లస్‌గా చేసుకుంటున్నాను. ప్రతీ భారతీయ మహిళ ఇండియా రోడ్స్‌పై నడిచేటప్పుడు చాలా అందంగా మంచి ఆకృతితో కనిపిస్తారు. సో అలానే తాను కూడా తన షేప్స్ తోనే బ్యూటీ స్టాండర్డ్స్ ని మారుస్తానని బలంగా చెబుతుంది.

దీనితో తన అందాల విషయంలో చేసిన కామెంట్స్ ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడమే కాకుండా తన దమ్ము చూసి తన ఫ్యాన్స్ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇదిలా ఉండగా ఈ ఏడాదిలో రెండు తెలుగు సినిమాలు ది ఫ్యామిలీ స్టార్‌లో హీరోయిన్‌గా కనిపించగా నెక్స్ట్ రెబల్ స్టార్ ప్రభాస్ భారీ చిత్రం కల్కి 2898 ఏడీలో చిన్న క్యామియో పాత్ర కూడా చేసింది.

ఇవి కాకుండా లేటెస్ట్‌గా యంగ్ హీరో అడివి శేష్ సరసన "డెకాయిట్"లో ఓ సీరియస్ రోల్‌లో మృణాల్ చాలా కాలం తర్వాత కనిపించబోతుంది. ఇదిలా ఉండగా తెలుగు సినిమాలు మాత్రమే కాకుండా హిందీలో కూడా పలు సినిమాలలో మృణాల్ నటిస్తోంది. అలాగే రెబల్ స్టార్ ప్రభాస్ సరసన ఓ సినిమా చేస్తుంది అన్నట్టుగా ఫిలింనగర్ టాక్ వచ్చింది కానీ అవి నిజం కాదని తేలిపోయాయి.




# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్‌పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# రష్మిక మందన్నపై మహేష్ ఫ్యాన్స్ ఫైర్ .. అంతలా ఏం చేసిందంటే..





ఇప్పుడు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది ఖచ్చితంగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నానే అని చెప్పాలి. కాగా రష్మికా వరుస సెన్సేషనల్ హిట్స్‌తో తెలుగు మార్కెట్‌లోనే కాకుండా పాన్ ఇండియా లెవెల్లో పలు సినిమాలు చేస్తూ ఫుల్ గా బిజీగా ఉంది.

కాగా రష్మిక హీరోయిన్‌గా బాగానే సెటిల్ అయ్యినప్పటికీ మిగతా హీరోయిన్స్ నుంచి వేరు చేసేలా మంచి స్టార్డం ఉన్నప్పటికీ.. అదే ఇతర హీరోయిన్స్ నుంచి ఈమెని మరో విషయంలో కూడా సెపరేట్ చేస్తుంది. రష్మికకి సినీ పరిశ్రమలో ఎన్ని హిట్స్ తో మంచి ట్రాక్ రికార్డు ఉందో అదే విధంగా సోషల్ మీడియాలో కూడా పలు ట్రోల్స్, విమర్శలను తాను ఎప్పటి నుంచో ఎదుర్కొంటూ వస్తుంది.

తన లుక్స్ పరంగా కూడా ట్రోల్స్ పడేవి. రీసెంట్ గానే పుష్ప 2 ప్రమోషన్స్ లో తన లుక్ చూసి చాలా మంది మైఖేల్ జాక్సన్ లా ఉందంటూ కామెంట్స్ చేశారు. ఈ తర్వాత పీలింగ్స్ సాంగ్ లో తన హాట్ చూసి కూడా చాలా కామెంట్స్ వచ్చాయి. ఇలా రష్మిక విషయంలో మాత్రం ఎప్పటికపుడు ఏదొక అంశం సోషల్ మీడియాలో హైలైట్ అవుతుంది. కానీ లేటెస్ట్ గా మహేష్ అభిమానుల ఆగ్రహానికి రష్మిక గురయ్యింది.

తాను రీసెంట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలు మర్చిపోయింది. ఆమెకి తాను లైఫ్ లో చూసిన మొదటి సినిమా ఏది అంటే తమిళ సూపర్ హిట్ చిత్రం "ఘిల్లి" అని చెప్పుకొచ్చింది. నేను ఎప్పుడు నుంచో దళపతి విజయ్ ఫ్యాన్ అని ఆ సినిమానే మొదట చూసాను అని చెప్పింది. కానీ ఈ చిత్రం మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాకి రీమేక్ అని తర్వాత తెలిసిందని చాలా కాన్ఫిడెంట్ గా చెప్పేసింది రష్మిక.

దీనితో ఈ పాయింట్ సోషల్ మీడియాలో మహేష్ ఫ్యాన్స్ కి ఆగ్రహం తెప్పింది. మహేష్ బాబు సినిమా "ఒక్కడు" కి రీమేక్ గా "ఘిల్లి"ని విజయ్ చేశారని.. దానిని కూడా రష్మిక ఇలా మార్చేయడం బాలేదు అంటూ సూపర్‌స్టార్ అభిమానులు మండిపడుతున్నారు. మినిమమ్ ఓ తెలుగు స్టార్ సినిమాల గురించి ఐడియా లేదు అన్నట్టుగా ఏకీపారేస్తున్నారు. అలాగే ఇతర నెటిజన్స్ కూడా రష్మిక ఇలా అనేసింది ఏంటి అని కూడా నవ్వుకుంటున్నారు.

నిజానికి విజయ్ .. మహేష్ బాబు చేసిన పోకిరి సినిమాని కూడా రీమేక్ చేసి తమిళ్ లో హిట్ కొట్టాడు. మరి రష్మిక ఆ రెండు సినిమాల విషయంలో కన్ఫ్యూజ్ అయ్యిందో ఏమో కానీ ఇపుడు ఇలాంటి సమాధానం చెప్పి బుక్కయ్యిపోయింది. ఘిల్లి సినిమా నుంచి చార్ట్ బస్టర్ సాంగ్ అపిడి పోడే పోడే సాంగ్ కి చాలా సార్లు డాన్స్ చేశాను అంటూ కూడా చెప్పుకొచ్చింది. మరి మహేష్ బాబుతో కూడా సరిలేరు నీకెవ్వరు అనే సినిమా చేసింది కానీ మహేష్ బాబు ఏయే సినిమాలు చేసాడో అనేది రష్మికకు తెలియకపోవడం మాత్రం ఆశ్చర్యకరం.

# బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్

చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రేమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.


ఉన్నత చదువులు చదువుతాడనుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎమోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫి, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫి ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.

బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్ఫ్యూజన్ రేకేత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com